అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శనివారం 25 ఫిబ్రవరి 2023

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రెబ్బెన : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా ఇస్తారన్నారు. కంటికి సంబంధించిన ఏ సమస్యన్నా నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ రామకృష్ణ, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, వార్డుసభ్యులు బి కవిత, తిరుపతి, ఎస్ శంకర్, మాజీ జెడ్పీటీసీ అజ్మెర బాబురావు, వైద్యసిబ్బంది డాక్టర్ రాకేష్, సుచిత్, పంచాయతీ సెక్రటరీ జలేందర్, కారోబార్ సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



నేడు ప్రజారోగ్య వైద్యుల సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ ప్రజారోగ్య వైద్యుల సంఘం (టీపీహెచ్‌డీఏ) ఎన్నికలను శనివారం నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మిట్‌పెల్లివార్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ ప్రక్రియ పూర్తవుతుందని, రెండు గంటలకు ఎన్నికలు ప్రారంభమవుతాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించేందుకు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ టి.కిరణ్, డాక్టర్ మజీద్‌లను సెంట్రల్ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ నియమించిందని పేర్కొన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు (2), జాయింట్ సెక్రటరీ కోసం ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు తుది ఫలితాలను వెల్లడిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులతో పాటు తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కత్తి జనార్దన్, డాక్టర్ పూర్ణచందర్‌లు హాజరవుతారని తెలియజేశారు.

ఆదిలోనే ఆంక్షల కత్తి..!

- ఎకరానికి ఆరు క్వింటాళ్లే కొనుగోలు
- ప్రభుత్వ నిర్ణయం పట్ల అన్నదాతల్లో ఆందోళన
- 8క్వింటాళ్లకు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాధన
- ఈ నెల 27నుంచి జిల్లాలో శనగ కొనుగోళ్లు ప్రారంభం

ఉమ్మడి జిల్లాలో శనగ రైతులు ఆదిలోనే అవాంతరాలు ఎదుర్కోనున్నారు. ప్రభుత్వం ఎకరానికి కేవలం ఆరు క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది.ఈ నిబంధన కారణంగా పండించిన పంటను పూర్తిగా అమ్ముకునే పరిస్థితి లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి కనీసం 9నుంచి 10క్వింటాళ్ల దిగుబడి రావడం..ప్రభుత్వం మాత్రం ఆరు క్వింటాళ్లే కొనుగోలు చేయాలని చెప్పడంతో మిగిలిన పంటను ఏం చేయాలో దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. మరోపక్క ఆరు క్వింటాళ్ల నిబంధన నుంచి ఎనిమిదికి మార్చాలని జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాధనలు వెళ్లినట్టు తెలిసింది. కానీ ప్రభుత్వం ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 27వ తేదీ నుంచి శనగ కొనుగోళ్ల ప్రారంభించాలని అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో జిల్లాలోని శనగ రైతుల పరిస్థితులపై కథనం..

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయాతో పాటు శనగ పంటను అధికంగా పండిస్తుంటారు. యాసంగిలో ఉమ్మడి జిల్లాలో అధికంగా ఈ పంటను సాగుచేశారు. ఈ యాసంగిలో వ్యవసాయశాఖ అంచనా ప్రకారం 8లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. కానీ మార్క్‌ఫెడ్ అధికారులు మాత్రం 4లక్షల క్వింటాళ్ల వరకు రావచ్చుని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5335 ఉండగా..ప్రయివేటులో క్వింటాల్‌కు రూ.4700 వరకు ఉంది. దీంతో రైతులంతా మార్కెట్‌లోనే పంటను విక్రయించేందుకు సన్నద్ధమవుతున్నారు. కానీ ప్రభుత్వ నిబంధన వీరికి శరాఘాతంలా మారుతోంది. కానీ ప్రభుత్వం తొలుత ఎకరానికి 5.28క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయాలని భావించినప్పటికీ తదనంతరం దీనికి 6.35క్వింటాళ్లకు పెంచింది. అయినప్పటికీ ప్రభుత్వ నిర్ణయం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎకరానికి 9 నుంచి 10క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని మేలు రకం భూమిలో దిగుబడి మరింత పెరుగుతుందని చెబుతున్నారు. ఈ లెక్కన ఎకరానికి ఆరు క్వింటాల్‌లు మాత్రమే కొనుగోలు చేస్తే మిగితా పంటను ఏం చేయాలా అని మదనపడుతున్నారు. ప్రయివేటులో విక్రయిస్తే క్వింటాల్‌కు రూ.వెయ్యి వరకు నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు

ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 27వ తేదీ నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా శనగ పంటను కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా తొమ్మిది కేంద్రాలు ఏర్పాటుచేశారు. కానీ ప్రభుత్వం ఎకరానికి ఆరు క్వింటాళ్ల నిబంధన విధించడంతో రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జిల్లాలో శనగ పంటకు అనుకూలమైన భూములు ఉన్నాయని ఎకరానికి కనీసం 10క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. పండించిన పంటను ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు సైతం ఈ విషయంపై తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఎకరానికి 8క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని జిల్లా అధికారుల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాధనలు వంపించారు. అక్కడ్నుంచి వచ్చే ఆదేశాల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.



బేల మండలం టాక్లి గ్రామానికి చెందిన ఈ రైతు పేరు బి.రాకేష్. యాసంగిలో ఆరు ఎకరాల్లో శనగ పంట వేశారు. ఎకరానికి 9క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. కానీ ప్రభుత్వం ఆరు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెబుతుండటంతో మిగిలిన మూడేసి క్వింటాళ్ల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి జిల్లాలో అనేక మంది రైతులు ఎదుర్కొంటున్నారు.



సమస్యను ప్రభుత్వానికి విన్నవించాం : నాగేశ్వర్, మార్క్‌ఫెడ్ డీఎం



జిల్లాలో వారం రోజుల వరకు శనగ పంట కోతలు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ నెల 27వ తేదీ నుంచి కొనుగోళ్ల ప్రారంభించాలని భావిస్తున్నాం. ఎకరానికి ఆరు క్వింటాళ్ల నిబంధన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఇక్కడ ఎకరానికి 9క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అక్కడ్నుంచి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటాం.

మన ఊరు-మన బడి పనుల పరిశీలన

నవతెలంగాణ-కాసిపేట

మన ఊరు-మన బడిలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని లంబాడితాండ(కే) గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో చేపట్టిన నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాన్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన నిర్వాహణను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఉపాధ్యాయులు కుడుదుల శ్రీనివాస్, వడ్డీ శంకరయ్య పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

నవతెలంగాణ-బోథ్

ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నిగిని గ్రామంలో హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌రెడ్డి, జక్కుల వెంకటేష్, నారాయణ, గోవర్ధన్, అనిల్, రాజు, సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మద్దిమాడలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మద్దిమాడ గ్రామ పంచాయతీలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, సర్పంచ్ ఆడె జంగు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ ఎంఎ అలీం, తహసీల్దార్ దిలీప్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఓసీసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రొడ్డ రమేశ్, ఉప సర్పంచ్ జ్యోతి రమేశ్, నాయకులు నాయిడి మల్లేశ్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని హేటిగూడ, రుద్రపూర్ గ్రామాల్లో బీజేపీ చేపట్టిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలువరు గ్రామస్తులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో డా.పాల్వాయి హరీష్ బాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రభారి రాజమౌళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు సౌమ్య, ప్రధాన కార్యదర్శులు సుల్కరి ఉమామహేష్, గణేష్ రష్టన్, ఎల్ములే మల్లయ్య, కవిరాజ్, దయన్న, దుర్గం కారు, మోర్లే బాబురావు, రౌతు లచ్చన్న, రవి, దుబ్బుల రావ్, మైదం శంకర్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ఉపాధిహామీ సిబ్బంది తాము చేస్తున్న విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్డీఓ కిషన్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నర్సరీ పెంపకం జాగ్రత్తలు వహిస్తూ పనులు చేయాలని అన్నారు. ప్రతిరోజు మూడుసార్లు మొక్కలకు నీళ్ల పడుతూ కాపాడాలని తెలిపారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనసాగుతున్న ఉపాధి పనుల్లో క్షేత్రస్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. బినామీ పేర్లకు తావివ్వరాదని హెచ్చరించారు. అటువంటివి దృష్టికి వస్తే మెట్లను వెంటనే తొలగించి, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకు జరిగిన సామాజిక తనిఖీల్లో పెనాల్టీలను సంబంధిత సిబ్బందిపై నుండి రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి శృంగేరి పర్యటన వివరాలు

నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి గర్భాలయ పునర్నిర్మాణానికి ఆలయ అధికారులు అర్చకులు, ఇంజనీరింగ్ అధికారులు కర్ణాటకలోని శృంగేరి పీఠం స్వామీజీ వారి అనుమతికి వెళ్లారు. శుక్రవారం ఈ పర్యటన వివరాలను దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలకు శృంగేరి పీఠాధిపతి స్వామీజీ తెలిపిన సూచనలను సలహాలను వివరించడం జరిగిందని ఈఓ విజయ రామారావు పేర్కొన్నారు. శృంగేరి పీఠాధిపతి ఆదేశాలకు అనుగుణంగా మార్పులు చేస్తూ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని మంత్రి, ఎమ్మెల్యే వివరించినట్లు ఈఓ తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

నవతెలంగాణ-సారంగాపూర్

మండల ఎంపీపీ మహిపాల్ రెడ్డి మేన కోడలు స్మితరెడ్డి-రాజారెడ్డి పెళ్లి, తోపాటు ప్యారా ముర్ మాజీ ఎంపీటీసీ ఐడీసీ లింగారెడ్డి కుమారుడు రమేష్ రెడ్డి-సప్నల ఇరువురి పెళ్లిలకు శుక్రవారం రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట పారిశ్రామిక వేత్త మురళీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి, జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, సొసైటీ చైర్మెన్ మాణిక్‌రెడ్డి ఉన్నారు.

ఆదివాసీ హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం

- తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం శంకర్



నవతెలంగాణ - జైనూర్

ఆదివాసుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం శంకర్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుడిమెత విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ సంఘాల నాయకులు రాజ్యాంగపరంగా పొందుపరిచిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామన్నారు. ఆదివాసుల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 11 కులాలను చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసులు గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. అందరు ఏకతాటిపై వచ్చి కలిసికట్టుగా ఉద్యమం చేసి తమ హక్కులను సాధించుకుందామని, రాబోయే రోజుల్లో కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి, విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడు ఉయిక చందన్‌షావ్, ఉపాధ్యక్షుడు ఆత్రం దత్తు, ఆదివాసీ సంఘాల నాయకులు కనక గంగారాం, పంద్ర శేషు, ఆత్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్

నవతెలంగాణ - కౌటాల



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్, కళాశాల స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ నెల 26 నుండి మార్చి రెండో తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నట్టు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండో సంవత్సరం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు 30 నిమిషాల ముందు హాల్‌టికెట్లతో కళాశాలకు రావాలని సూచించారు. చదువులో ప్రతి విద్యార్థి రాణించి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీకి జాతీయ అవార్డు



నవతెలంగాణ-బోథ్

మండలానికి చేసిన సేవలను గుర్తిస్తూ మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీకి జాతీయ అవార్డు దక్కింది. శుక్రవారం చైర్మన్ అనిల్ మాసంకు న్యూఢిల్లీకి చెందిన ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ఆరిఫ్ అవార్డును అందజేశారు. 12 సంవత్సరాలుగా తల్లి పేరు మీద చేసే సేవలను సామాజిక మాధ్యమాల గుర్తించామని ప్రగతి ఫౌండేషన్ చైర్మెన్ పేర్కొన్నారు. అనిల్ చేసిన సేవలను అభినందించారు. కార్యక్రమంలో ప్రగతి ఫౌండేషన్ సెలక్షన్ కమిటీ సభ్యులు ఏ శ్రీధర్, వీడీసీ చైర్మన్ గట్ల గంగాధర్, ఆర్‌టిసి కంట్రోలర్ సాయన్న, సొసైటీ డైరెక్టర్ నారాయణ పాల్గొన్నారు.

జీవాల్లో రక్తహీనతను నిర్మూలించాలి



నవతెలంగాణ-భీమారం

జీవాల్లో ఏర్పడే నట్టలను నిర్మూలించడం ద్వారా రక్తహీనత మెరుగుపడి మరణాల శాతం తగ్గుతుందని జిల్లా పశువైద్యాధికారి రమేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గొర్రె, మేకలకు నట్టల నివారణ మందులను మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాల్లో అంతర, బాహ్యపరాన్న జీవులతో ఎదుగుదల లోపించి, చివరకు రక్తహీనతతో పశువులు చనిపోతాయని అన్నారు. రైతు దీన్ని అధిగమించేందుకు శాఖ పరంగా ఉచితంగా అందించే నట్టల నివారణ మందును పశువులకు అందించాలని సూచించారు. దీంతో పశువుల్లో రోగ నిరోధక శక్తి పెంపొంది జీవాల బరువు పెరుగుదల కనిపిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందును గొర్రె, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ, గొర్రె, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ఆవుల సురేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల వివరాలు పంపించాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలు నిర్ణీత ప్రొఫార్మాలో అందజేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్‌తో కలిసి తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపికను ప్రాథమిక విచారణ నిర్వహించి నిర్ణీత ప్రొఫార్మాలో నివేదికలు ఈ నెల 28లోగా అందజేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీకి కోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జైనథ్, ఆదిలాబాద్ అర్బన్, మావల, బోథ్, సిరికొండ, తాంసి, ఇంద్రవెల్లి, ఉట్నూరు, గాదిగూడ, నార్నూర్ తదితర మండలాల తహసీల్దార్లతో సమీక్షిస్తూ ఆయా మండలల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు, ఇప్పటికే ఆధీనంలో ఉన్న లబ్ధిదారుల వివరాలు, తదితర పూర్తి సమాచారాన్ని విచారణ నిర్వహించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆబాది కంఠం, సాదాబైనామా, పట్టా భూములు తదితర వివరాలు పంచాయతీ నివేదిక ప్రకారం పరిశీలించి ఎంతమందికి పట్టాలు ఇవ్వవచ్చు అనే వివరాలను తహసీల్దార్లు వారి పరిధిలోని ఒకటి రెండు గ్రామాలను సందర్శించి వివరాలు అందజేయాలని సూచించారు. నాలుగైదు మండలాల్లో జిల్లా పంచాయతీ అధికారి పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సహాయ ట్రైనీ కలెక్టర్ శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డబుల్ బెడ్‌రూమ్ నోడల్ అధికారి బసవేశ్వర్, మావల, ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

విగ్రహాలు ధ్వంసం



నవతెలంగాణ - బెజ్జూరు

మండలంలోని అందుగులగూడ గ్రామ సమీపంలోని ముసులమ్మ గుట్టపై ఉన్న పురాతనమైన శివాలయ, నాగదేవత ఆలయంలోని విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి జాతర అనంతరం గుట్టపైన ఎవరూ లేని సమయంలో గురువారం రాత్రి ఈ ఘటనకు పాల్పడినట్టు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆలయానికి వెళ్లిన భక్తులకు విగ్రహాలు పూర్తిగా ధ్వంసం చేసి హుండీలను, సామాగ్రిని ఒకచోట చేర్చి కాలబెట్టారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుండగులు ఈ ఘటనకు పాల్పడ్డారని, ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని భక్తులు కోరుతున్నారు. విగ్రహాల ధ్వంసం విషయం పోలీసులకు తెలియడంతో శుక్రవారం రాత్రి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని వదిలిపెట్టమని పోలీసులు తెలిపారు. దుండగులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ హన్మంతు కోరారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనులు వేగిరం చేయాలి



నవతెలంగాణ-జైపూర్

వేసవిలో తాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా మిషన్ భగీరథ పనుల నిర్వహణ మరింత వేగిరం చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశించారు. చెన్నూర్ నియోజకవర్గానికి సంబంధించి మిషన్ భగీరథ పనులపై శుక్రవారం కలెక్టర్ సంతోష్‌తో కలిసి అధికారులతో జిల్లా కేంద్రంలో సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలో గల ఐదు మండలాల్లో 102 గ్రామ పంచాయతీలు, మూడు మున్సిపాలిటీలు 64 వార్డుల వారీగా మిషన్ భగీరథ, గ్రిడ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజవకర్గంలో ఇప్పటి వరకు 1072 కిలో మీటర్లు మీద పైప్‌లైన్ పూర్తి చేసి మెయిన్ గ్రిడ్‌కు సంబంధించి 482 కిలో మీటర్ల పైప్‌లైన్ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో 283 ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసి 67,163 నివాస గృహాలు, 2.62 లక్షల మందికి తాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించబోమని కాంట్రాక్టర్లను, ఏజెన్సీ ప్రతినిధులను హెచ్చరించారు. తప్పదనుకుంటే కాంట్రాక్టర్‌ను మార్చి కొత్తవారితో పనులు చేపట్టి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో నీటి లీకేజీలు, పైపు లైన్ డ్యామేజీలు ఉన్నందున వెంటనే వాటికి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ పనులతో ధ్వంసమైన రోడ్లు నిర్మించాలని సూచించారు. సమావేశంలో సీఈ అండ్ ఎస్ఈ జ్ఞాన్‌కుమార్, ఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ అంజన్‌రావు, ఈఈ గ్రిడ్ మధుసూదన్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల విద్యార్థిని ప్రీతికి న్యాయం చేయాలి

కాగజ్‌నగర్ : కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారకులను కఠినంగా శిక్షించి, ఆమెకు న్యాయం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జుమ్మిడి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో షీ టీంలు పేరుకు మాత్రమే ఉన్నట్లు ఆయన ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం, పోలీసు అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రీతి ఘటనకు కారకులను కఠినంగా శిక్షించని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి డి యశ్వంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్, కార్తీక్, గణేష్, విద్యార్థినులు శ్రావణి, తేజ, సుప్రియ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
శనివారం 25 ఫిబ్రవరి 2023

విద్యార్థులకు ఉచిత ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-నార్నూర్



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు దివంగత డీసీసీబీ చైర్మెన్ నాందేవ్ కాంబ్లే తనయుడు అన్నాభావు సాఠే జిల్లా అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే శుక్రవారం 264 మంది పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. తండ్రిని ఆదర్శంగా తీసుకొని అటు సమాజం ప్రజా సేవలో ఇటు పేద ప్రజలకు, విద్యార్థులకు తనవంతు సాయం అందిచడానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కాంబ్లే త్రిముఖ్, మన్సూర్, కేశవ్, మోతే రాజన్న, కోర్రేల మహేందర్, ప్రిన్సిపల్ చినప్పరెడ్డి, ఖుర్మంబే రాజు ఉన్నారు.

డాక్టర్లు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-బోథ్

ప్రభుత్వ డాక్టర్లు సమయపాలన పాటించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక సివిల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులు పరిశీలించి, అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండారు శ్రీధర్‌రెడ్డి, నాయకులు కొడప విజయ్, జుగాది రావు, షేక్ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



నవతెలంగాణ-కడెం

రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలని కడెం ఎస్సై కొసన రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని సూచించారు. ఆటోలకు సంబంధించిన అన్ని రకాల ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మైనర్ వ్యక్తులకు ఆటోలను ఇచ్చి రోడ్డు మీద తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆటోలో పరిమితి ప్రయాణికులతో ఆటోలను నడపాలని అన్నారు. మద్యం సేవించి ఆటోలను నడిపిన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు దేవ్, భీంరావ్ పోలీసులు మండల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కుభీర్

రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుభీర్ సర్పంచ్ మీరా విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కుభీర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను కంటి వెలుగు శిబిరంలో చేసుకోవాలని సూచించారు. ఉచిత పరీక్షలతో పాటు అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను సైతం మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కవిరాజ్, ఎంపీటీసీ పోసాని బాయి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల పీరాజి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు డొంతుల మహేష్, సాయినాథ్, సూది రాజన్న, లింగన్న, కళ్యాణ్ డాక్టర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్స్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ఎంపీని కలిసిన దండోరా నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మార్చిలో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని లేవనెత్తాలని కోరుతూ మాదిగ హక్కుల దండోరా నాయకులు ఎంపీ సోయం బాపురావును శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్ప గుచ్చం అందించి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాట్లాడుతూ వచ్చే నెల 13నుండి పార్లమెంటు సమావేశాలు ఉన్నందున పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశం ప్రస్తావించాలని కోరారు. ఆ అంశాన్ని దగ్గరుండి కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఎంపీ మాట్లాడుతూ తాము మొదటి నుండి వర్గీకరణ అంశంలో కట్టుబడి ఉన్నామని తప్పకుండా వర్గీకరణ అంశాన్ని సభలో చర్చిస్తానని భరోసా కల్పించాలని అన్నారు. మాదిగ హక్కుల దండోరా బృందాన్ని త్వరలో ప్రభుత్వ పెద్దలతో సమావేశ పరుస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. తమ పార్టీ ఆది నాయకత్వం వర్గీకరణ విషయంలో సానుకూలంగా ఉందని త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పెర్క రాజేశ్వర్, నాయకులు బట్టు మహేందర్, నరికుంటి పెంటన్న, గణేష్, రజినిబాబు పాల్గొన్నారు.

మళ్లీ పులుల సంచారం

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, తాంసి(కె) పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రాంతంలో గురువారం రాత్రి నాలుగు పులులు రోడ్డుపై తిరుగుతూ కనబడ్డట్లు టిప్పర్ డ్రైవర్లు తెలిపారు. డ్రైవర్లు సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. మళ్లీ పులులు కనబడంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు శుక్రవారం తాంసి(కె) పరిసర ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.51వేలు అందజేత

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని రవీంద్రనగర్ కాలనీకి చెందిన మూర్తి రాములు ఆలయానికి శుక్రవారం మాజీ ఎఎంసీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి కుటుంబ సమ్మేతంగా వెళ్లి దర్శించుకున్నారు. అనంతరం ఆలయాభివృద్ధికి రూ.51వేలు ఆర్థిక సాయన్ని నిర్వహకులు బాలు నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.మాణిక్‌రెడ్డి, లాల్‌రెడ్డి ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ ఆధ్వర్యంలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం కే.కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఆర్టీసి అభివృద్ధి కోసం సలహాలు, సూచనలతో పాటు సమస్యలను తెలుపవచ్చని పేర్కొన్నారు. 9959226002 సెల్ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-కుభీర్



ముధోల్ నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాల్లోని ఆలయాలను నిర్మించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రంగశివుని గ్రామపంచాయతీలో దేవాదాయశాఖ నుంచి రూ.12లక్షల నిధులు మంజూరైన మహాదేవ్ మందిరాన్ని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి స్థానిక సర్పంచ్ కదం దత్తురాం పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ సీఎం కేసీఆర్ దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కృషితో మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లోని పురాతన ఆలయాలకు నిధులు మంజూరు చేసి నిర్మించడంతో వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ డిగంబర్ పటేల్, రైతు సంఘం అధ్యక్షుడు శేరి సురేష్, సాయినాథ్, గ్రామస్తులు ఉన్నారు.

సేవాలాల్ చూపిన బాటలో నడవాలి

- మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
- ఘనంగా సేవాలాల్ 284వ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నిర్మల్

బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని దివ్యానగర్ సమీపంలో శుక్రవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి ఎంతో కృషి చేశారని, వారి అభివృద్ధికి, తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. అలాంటి సేవాలాల్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు. బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను దేశంలో ఎక్కడ లేని విధంగా అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అంతేగాకుండా, సేవాలాల్ జయంతి వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసి గిరిజనులపై ఉన్న ప్రేమాభిమానాన్ని చాటుకుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జగదాంబ-సేవాలాల్ మందిరానికి రూ.3 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రూ.ఒక కోటితో నిర్మల్ బంజారా భవన్ నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్, కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్, వేణుగోపాల్ చారి, సేవాలాల్ ధర్మ ప్రచారకుడు ఆడే ప్రేమ్‌సింగ్, వెంకట్‌రావు, తుకారం, జెడ్పీటీసీ జానుబాయి, రాథోడ్ రోహిదాస్ నాయక్ పాల్గొన్నారు.



శనగ టోకెన్ల కోసం రైతుల పడిగాపులు



నవతెలంగాణ-బాసర

ఆరుగాలం కష్టపడే రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. పంట సాగు ప్రారంభం నుండి విత్తనాలు, ఎరువులు, పంట కాపాడుకోడానికి ఆఖరకు పంట అమ్ముకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అర్ధరాత్రి నుండి టోకెన్ల కోసం పడిగాపులు తప్పడం లేదు. మండల కేంద్రంలోని సొసైటీ గోదాం వద్ద గురువారం అర్ధరాత్రి నుండి శనిగ టోకెన్ల కోసం పట్టా పాస్‌బుక్ కవర్లను, బండలను వరుసలో నిలబెట్టారు. మండల పరిధిలో 10 గ్రామాలు ఉన్నా ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల వద్ద టోకెన్లు అందజేస్తే ఈ తోపులాట ఉండదని పలువురు రైతులు పేర్కొన్నారు. మహిళా రైతులు సైతం టోకెన్ల కోసం క్యూకట్టారు. 10 గ్రామాల రైతులు ఒకేసారి రావడంతో తోపులాట చోటుచేసుకుంది. టోకెన్ల కోసం గంటల కొద్ది వేచి ఉండే పరిస్థితి నెలకొంది. అధికారులు ఒక్కో రైతుకు మూడు టోకెన్లనే అందిస్తున్నారు. ఈ మూడు టోకెన్‌లలో 15 క్వింటాళ్ల శనగ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని టోకెన్లను అధికంగా అందజేయాలని రైతులు కోరుతున్నారు. మండల పరిధిలో సుమారుగా 20వేల ఎకరాలలో రైతులు శనగ పంటను సాగు చేశారు. సంబంధిత అధికారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా టోకెన్‌లను ఇచ్చే కేంద్రాల సంఖ్యను పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల పంట సాగు ఆధారంగా టోకెన్లను అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని రైతుల పంటలను కొనుగోలుకు సమయం ఇస్తామని అన్నారు.

మున్సిపల్ ఆదాయ మార్గాలపై ప్రణాళికలు

నవతెంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ ఆదాయం పెంచుకునే మార్గాలపై ప్రణాళికలు ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ సూచించారు. శుక్రవారం తన కార్యాలయ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి మున్సిపల్ బడ్జెట్, ఆదాయ మార్గాల పెంపు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రాపర్టీ పన్ను వసూళ్లు, ఖాళీ స్థలాలపై పన్ను, షాపింగ్ కాంప్లెక్స్, వినోదం, ప్రచారం, భవన నిర్మాణాల అనుమతులు, తదితర అంశాలపై పన్ను వసూళ్ల ద్వారా ఆదాయాలను పెంచుకునే విధంగా మార్గాలను ప్రతిపాదించాలని సూచించారు. వివిధ పథకాల కింద ప్రభుత్వం కేటాయించే నిధులు, ప్రత్యేక నిధుల ద్వారా మున్సిపల్ పరిధిలో నిర్వహించే పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రీన్ బడ్జెట్ కింద 10శాతం నిధులు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. మెప్మా గ్రూప్‌ల ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ఆర్నమెంటల్ మొక్కల పెంపకం చేపట్టే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు అవసరమైన సబ్బులు, యూనిఫాం, కొబ్బరి నూనె, షూస్, గ్లాసులు, తదితర వస్తువులు ప్రతీ సంవత్సరం అందజేయాలని అన్నారు. పశు వధశాలను శాస్త్రీయంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో వీధి కుక్కల వలన ప్రజలకు



ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, వీధి కుక్కలకు జంతు జనన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని తెలిపారు. పందుల పెంపకం యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలోకి రాకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కమీషనర్ ఏ.శైలజ, డీఈఈ తిరుపతి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదు'



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

తమ నాయకుడు ఎమ్మెల్యే జోగు రామన్నపై దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని జైనథ్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మద్దుల ఊశన్న అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా అభీష్టానికే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తి తమ నాయకుడని, పార్టీల కతీతంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే తమ నాయకునిపై అనవసర దుష్ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇటీవల బీజేపీ యువ నాయకులు పాయల్ శరత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో తమ నాయకునికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే అటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీల కతీతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ సర్పంచ్‌లు ఉన్న ఆడ గ్రామంలో రూ.12 లక్షల 67 వేలతో, కౌటలో రూ.75 లక్షల 99వేలు, కరంజిలో రూ.48 లక్షలు, తరోడలో రూ.32 లక్షల 93 వేలు, పార్డి(కె)లో రూ.18 లక్షల 50 వేలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షులు పొతంశెట్టి సాములు, ఉపాధ్యక్షులు నిమ్మల ప్రభాకర్, సర్పంచ్ సంద మమత విక్టర్, సురేఖ వెంకన్న, తోక రమా రమేష్, మురాడే అర్చన దిలీప్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ రవాణాకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

- ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మానవ అక్రమ రవాణాకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఆపత్కాలంలో అందుబాటులో ఉన్న హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం చేరవేసి రక్షణ పొందాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సంజయ్ నగర్ కేజీబీవీ పాఠశాలలో ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ మేరకు డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాకు గురైన వారు వెట్టి చాకిరి, లైంగిక దోపిడీ, ఆర్గాన్స్ దోపిడీ, ఇతరత్రా వేధింపులకు గురువుతారని అన్నారు. అక్రమ రవాణాకు గురి కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఆపత్కాల సమయంలో 100, 1098, 181, 139 వంటి హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్



అధ్యక్షులు ఎన్నాల నగేష్, పీపీ రమణరెడ్డి, న్యాయవాదులు దాసరి గంగారాం, అలుగుల అశోక్, ఉమేష్ రావు డోలే, సీడబ్ల్యూసీ చైర్మెన్ వెంకటస్వామి, సీఐ పురుషోత్తం పాల్గొన్నారు.

నూర్పిడి యంత్రంలో పడి మధ్యప్రదేశ్ వాసి మృతి



నవతెలంగాణ-ముథోల్

శనగలు పడుతుండగా ప్రమాదవశాత్తు ఒకరు నూర్పిడి యంత్రంలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని వితోలి గ్రామంలో చోటు చేసుకుంది. ముథోల్ ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బేతుల్ జిల్లా బేస్‌దేహి తాలుకా మారుపాని గ్రామానికి చెందిన మనీష్ దుర్వే(23) ఉపాధి కోసం ఇక్కడి ప్రాంతానికి వచ్చాడు. శుక్రవారం మండలంలోని వితోలి గ్రామ శివారులో ఓ రైతు చేనులో శనిగ నూర్పిడి యంత్రంతో శనిగ పంటను పడుతున్నాడు. ప్రమాదవశాత్తు నూర్పిడి యంత్రంలో పడి పోయాడు. యంత్రంలో పడిపోయిన మనీష్ అందులో చుట్టుకపోయి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్సై పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తోటి స్నేహితులు తెలిపారు. పొట్టకూటి కోసం వచ్చి ప్రమాదవశాత్తు మరణించడం తోటి స్నేహితులను కంటతడి పెట్టించింది.

రేపు బీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

బీసీ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక బీసీ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యేలు జోగు రామన్న, రాథోడ్ బాపురావు, రేఖానాయక్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌతు మనోహర్, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, సుహాసిని రెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకుడు అనిల్ కుమార్, డాక్టర్ రవికిరణ్ యాదవ్ హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని బీసీ కార్యవర్గ సభ్యులు, బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి అజయ్ కుమార్, మేకల అశోక్, ఆశమ్మ మోహన్ బాబు, రాజారెడ్డి, యువరాజ్, నర్ర నవీన్ యాదవ్, నర్సింగ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వి మోసపూరిత వాగ్దానాలు



నవతెలంగాణ-తాంసి

బీఆర్ఎస్ మోసపూరిత వాగ్ధానాలు చేసి ప్రజలను మోసం చేస్తుందని ఎంపీ సోయం బాపురావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ప్రజా గోస బీజేపీ బరోసా కార్నర్ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో కాలం వెల్లడిస్తుందని సీఎం కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలయ్యిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని రైతులకు ఫాసల్ బీమా లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం తప్పిదమేనని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కటి అమలుకు నోచుకోలేదని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్ తమ కార్యవర్గ సభ్యులతో కలిసి మొట్ట మొదట సారిగా గ్రామానికి వచ్చిన ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, నాయకులు రాజు, మదన్, లస్మన్న, రామారావు, సత్యనారాయణ, మహేందర్, రమేష్ ఉన్నారు.

అవినీతి కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

అవినీతి కుటుంబ పాలనకు బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని డోంగర్‌గావ్ శక్తి కేంద్రం ఇన్‌చార్జీ జాదవ్ దన్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో రితేష్ రాథోడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల పాలనలో స్థానిక సంస్థలలో కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి పనులు చేపడుతున్నాయని అన్నారు. సీసీ రోడ్స్ ఎల్ఈడీ లైట్స్, రైతు వేదికలు, స్మశానవాటికలు, మరుగుదొడ్లు, మహిళకు ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు మరప రాజు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ దీపక్ సింగ్ షెకావత్, పార్టీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం, మండల ఉపాధ్యక్షుడు ముండే రాజేశ్వర్, దస్నాపూర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి యశ్వంత్ పటేల్, బూత్ అధ్యక్షులు జాదవ్ వినోద్, మడవి సురేష్, గ్రామపటేల్, నాయక్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 25 ఫిబ్రవరి 2023

పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-జన్నారం



గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్లా అన్నారు. శుక్రవారం ఆ సంఘం క్యాలెండర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గిరిజనులకు వెంటనే పట్టాలవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.అశోక్, గిరిజన గ్రామాల నాయకులు గిరిజబాయి, మేస్రం రాంబాయి, సదాల లింగవ్వ, మెట్టుపల్లి అమ్మాయి, కట్ల రాజ్యలక్ష్మి, ఎండీ హాజీరా బేగం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్లీనరీకి బయలుదేరిన శ్రేణులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



చత్తీస్‌గడ్‌లోని రాయపూర్‌లో నిర్వహించే అఖిల భారత కాంగ్రెస్ 85వ ప్లీనరీకి కాంగ్రెస్ నాయకులు బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలు భవిష్యత్‌లో అనుసరించాల్సిన విధి విధానాల గురించి ప్లీనరీలో చర్చించడం జరుగుతుందన్నారు. ప్లీనరీకి వెళ్లిన వారిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, టీపీసీసీ నాయకురాలు మర్సుకోల సరస్వతి, ఆసిఫాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు మసాదే చరణ్ ఉన్నారు.

ప్రతి వీధికీ పక్కా సీసీ రోడ్లు

- ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జైపూర్‌లో..

నవతెలంగాణ-భీమారం

బీఆర్ఎస్ హయాంలో ప్రతి విధికీ పక్కాగా సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.3.06 కోట్లతో 62 సీసీ మెటల్ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించడంతో ప్రాంతం చాలా వెనబడిందని విమర్శించారు. గతంలో జరిగిన అభివృద్ధి అనే మాటకొస్తే శూన్యమేననేది నేటి అభివృద్ధి పనులను చూస్తే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో కాలంగా వెనకపడిన చెన్నూర్ నియోజకవర్గ ప్రాంతాలలో అభివృద్ధిని సాధించుకుంటున్నామన్నారు. ప్రాంతాలతోనే రాష్ట్రం, రాష్ట్రలతోనే దేశం అనే నినాదంతో దేశ రాజకీయాలను ప్రశ్నించేదిశగా టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ప్రజలు అధరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గద్దె రాంరెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు చెరుకు సర్వోత్తంరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ భుక్య తిరుమల, పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు పొడేటి రవి, శ్రీకాంత్ గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, దాసరి మధునయ్య, మండల కోఆప్షన్ మెంబర్ బాబర్‌ఖాన్ పాల్గొన్నారు.

జైపూర్ : ఎవ్వరి జెండాలు మోయకుండా ఎవ్వరికో జేజేలు కొట్టకుండా పోరాడి సాధించుకున్న మన తెలంగాణలో మన ప్రాంతాన్ని అభివృద్ధితో ముందుకు తీసుకెళ్దామని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక ఎంపీపీ గోదరి రమాదేవి లక్ష్మన్, జడ్పీటీసీ మేడి సునిత తిరుపతితో కలిసి మండల పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. మండల పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో రూ.5.53 కోట్ల అంచనా వ్యయంతో 106 సీసీ రోడ్లు, మెటల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణాలో మన బతుకులు మార్చడం కోసం సీఎం కేసీఆర్ పాలనలో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పెద్దపల్లి రమేశ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుండు తిరుపతి, మండల కోఆప్షన్ మెంబర్ జైనోద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బలమూరి అరవింద్‌రావు, పాలమాకుల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామంలో రూ.2 కోట్ల నిధులతో మందమర్రి మండల పరిధిలోని 42 సీసీ, మెటల్ రోడ్ల పనులకు శుక్రవారం ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. అలాగే రామకృష్ణాపూర్ పట్టణంలో బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన ఆర్‌కేపీ క్లబ్ లో నిర్వహించే మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఇటీవల అకాల మరణం చెందిన మందమర్రి పట్టణ బీఆర్ఎస్ యువ నాయకులు రియాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్‌నేత, జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్, మెడిపెల్లి సంపత్ పాల్గొన్నారు.

అస్వస్థకు గురైన గని కార్మికులకు పరామర్శ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ప్రమాదవశాత్తు శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్పీ-3 గనిలో గ్యాస్ లీక్ అయి అస్వస్థతకు గురైన కార్మికులు రవి, రజనీకాంత్‌లను స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాజా రమేష్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఆదర్శ విద్యార్థులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.విక్రమ్, చాపిడి అజయ్ అంతర్జాతీయ స్థాయి అండర్ ఆర్మ్ క్రికెట్ పోటీలో రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ నెల 22 నుండి 24 వరకు నేపాల్‌లోని పొఖ్రాన్‌లో నిర్వహించిన 4వ ఇండో-నేపాల్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి పతకం సాధించి పాఠశాలతోపాటు జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అన్నారు. విద్యార్థుల్ని చదువుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్ ఉన్నారు.

ఇంధన్‌పల్లిలో ప్రజా గోస - బీజేపీ భరోసా



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్, రాష్ట్ర గిరిజన మూర్చ ప్రధాన కార్యదర్శి సట్ల అశోక్, ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు హరినాయక్‌లు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి చెందుతుందన్నారు. కేసీఆర్ మోసపూరిత పాలనకు చమర గీతం పాడాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తేవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోలి చందు, ప్రధాన కార్యదర్శి, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి వంగపల్లి సురేష్, ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్, జిల్లా ఎస్సీ మోర్చా బద్రి నాయక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నవేని పవన్, రాష్ట్ర నాయకులు కొండపల్లి మహేష్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కడ అనిల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నల్ల కృష్ణ, బూత్ అధ్యక్షుడు కొండ మల్లేష్, మేతర విద్యాసాగర్, మూతి మల్లేష్, బుద్ధి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ధర్మారావుపేట రైతు వేదికలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయాధికారిని దేవులపల్లి వందన మాట్లాడుతూ యాసంగి వరిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరింఆచరు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల చంద్రశేఖర్, ఏఈఓ అంజలి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ పోడేటి రాజాగౌడ్, సక్రునాయక్ పాల్గొన్నారు.

హిందువాహిని జిల్లా, మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్



హిందూ వాహిని ఆసిఫాబాద్ జిల్లా, పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు యోగా చార్య అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు సైదం నాగరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. ఆసిఫాబాద్ మండల అధ్యక్షునిగా దుడిసె వినోద్, ప్రధాన కార్యదర్శిగా బొట్టుపెల్లి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పి.గురుమూర్తి, రవి, కార్యదర్శులుగా పవన్ కళ్యాణ్, తరుణ్, జాయింట్ సెక్రటరీలుగా సాయి చరణ్, నరేష్, అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా చీల నితేష్‌ని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కండ సహకార్యదర్శి వేణుగోపాల్, కార్యకర్తలు వెలుములే దిలీప్, సాయి పాల్గొన్నారు.

27న రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్, దూడల అశోక్‌లు కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర స్థాయి సదస్సులో అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను దారి మళ్లించకుండా, వెల్ఫేర్ బోర్డులో జమ అవుతున్న సేస్ డబ్బులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న వెల్ఫేర్ బోర్డు నిధులను పెంచి ఇవ్వాలని కోరారు. రిజిస్టర్ చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాల్లో నివాస ప్రాంతాలలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వీటన్నింటిపై చర్చించేందుకు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపకల్పనకు ఈ సదస్సు వేదిక కానుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు కమలాకర్, ప్రధాన కార్యదర్శి ధర్మాయి రవి, జిల్లా కోశాధికారి ఆనంద్ రావు పాల్గొన్నారు.

26న ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కాగజ్‌నగర్‌లో నిర్వహించే ప్లీనరీ సమావేశాన్ని విజవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లీనరీ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కుమురంభీం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంపై చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నం చేసేందుకు కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాల వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మరిన్ని జిల్లా సమస్యలు ప్లీనరీలో చర్చకు వస్తాయని, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు కాగజ్‌నగర్ పట్టణంలోని బంధన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసేల కార్తిక్, దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ



కౌటాలలో..

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గురుడుపేట్, తాటినగర్ గ్రామాలలో మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందును శుక్రవారం ఉచితంగా పంపిణీ చేసినట్లు పశు వైద్య అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మూగ జీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూగ జీవాలకు వచ్చే వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. పశువులకు గొర్రెలకు, మేకలకుకు ఏవైనా వ్యాదులు వచ్చినట్లైతే తమకు రైతులు సమాచారం అందిస్తే నేరుగా రైతుల ఇంటికి వచ్చి ఉచితంగానే వైద్యం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నం సోమయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మెరిపెల్లి బ్రహ్మయ్య వైద్య సిబ్బంది రాజన్న, సందీప్ ఉన్నారు.

జన్నారం : మండలంలోని తపాలాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామంలోని, యాదవులకు ఇతర రైతులకు చెందిన గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ నైనాల తిరుపతి, గొర్రెల మేకల కాపర్ల సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు పన్నాల గోపాల్ మాట్లాడుతూ యాదవులు ఇతర రైతులు తమకున్న గొర్రెలకు, మేకలకు, పశువులకు నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. వేసవిలో పశువులపై రైతుల అప్రమత్తంగా ఉండాలన్నారు.

కోటపల్లి : గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు గ్రామంలో ప్రతి రైతు వేయించాలని జనగామ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో మేకలు, గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. గొర్రెలు, మేకలలో ఏలికపాములు, బద్దెపురుగులు, లివర్‌ఫ్లూక్ మొదలగు అంతర్ పరాన్న జీవుల వల్ల అనేక అనర్థాలు సంభవించి, గొర్రెలు, మేకల పెంపకం దార్లు సుమారు 30 శాతం ఆదాయం కోల్పోతున్నారన్నారు. అందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు తాగించి రైతులు లబ్ది పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లూరి చంద్రయ్య పాల్గొన్నారు.



కోటపల్లిలో..

27న పూలే నాటక ప్రదర్శన

- కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు



నవతెలంగాణ-మంచిర్యాల

మహాత్మ జ్యోతిబా పూలే జీవితంపై ఈ నెల 27న నాటక ప్రదర్శన ఏర్పాటు చేశామని వివిధ సామాజిక న్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాలలో నాటక ప్రదర్శన కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ఫిబ్రవరి 27న సాయంత్రం 6 గంటలకు 'సత్యశోధన' నాటకంలో భాగంగా మహాత్మా పూలే సావిత్రిబాయి పూలేలు సాగించిన సామాజిక న్యాయ ఉద్యమాలు, వారి పోరాటాల గురించి ద్వారా వివరించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. నేటికీ 170 ఏళ్ల క్రితమే భారతీయులందరూ సమానులేనని, అందరికీ సమాన అవకాశాలు దక్కాలనే ఆశయం కోసం ఒంటరి పోరాటం నడిపిన మహానుభావుడు పూలే జీవితం నుంచి నేటి తరం నేర్చుకోవాల్సిన అంశాలన్నీ ఉన్నాయని వారు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ నాటక ప్రదర్శనకు హాజరై మహాత్మా పూలే జీవితం పోరాటాలు అందించే సందేశాన్ని స్వీకరించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక కన్వీనర్ పలిగిరి కనకరాజు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి డూర్కె మోహన్, బీసీ ఐక్య వేదిక కన్వీనర్ కనుకుంట్ల మల్లయ్య, మోతె రామదాసు, సీఐటీయూ నాయకులు గొమాస ప్రకాశ్, మారపల్లి రాజయ్య, జాడి రాజేశ్, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, కైలాసం పాల్గొన్నారు.

సోమగూడెంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



నవతెలంగాణ-కాసిపేట

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమగూడెం లో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు భారత్ జోడో యాత్రకు అనుసంధానంగా హాత్ సే హాత్ జూడో యాత్రను శుక్రవారం సోమగూడెం గ్రామంలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. గ్రామంలో ఉపసర్పంచ్ ఆరెపల్లి ప్రవీణ్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు అనంతర గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాలా మందికి పింఛన్లు రావడం లేదని తాగు నీరు, కరెంట్, రోడ్డు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ, 104, 108, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో ఎంతో మేలు చేకూరిందన్నారు. మోదీ పాలనలో వంట గ్యాస్ ధర లతోపాటు డీజిల్ పెట్రోల్ ధరలు కూడా విపరీతంగా పెరిగాయని పేద ప్రజలు బతకడమే చాలా కష్టంగా ఉందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు వచ్చిన వారికి ఆరోగ్యశ్రీ వర్తిస్తలేదని కాంగ్రెస్ హయాంలో తెల్ల రేషన్ కార్డులపై తొమ్మిది రకాల వస్తువులు వచ్చేవని ఇప్పుడున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలకుఏం న్యాయం చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షుడు వేముల కృష్ణ, మాజి అధ్యక్షుడు సిద్ధం తిరుపతి, దూడం మహేష్, సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు చిలుముల శంకర్, రొడ్డ శారద, బండి ప్రభాకర్, ముడిమడుగుల మహేందర్ పాల్గొన్నారు.

సదరన్ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో రానున్న మార్చి నెలలో నిర్వహించే సదరన్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూగ, చెవిటి సదరన్ క్యాంపు వచ్చే నెల 3వ తేదీన, కంటిచూపుకు సంబంధించి సదరం క్యాంప్ మార్చ్ నెల 14న, ఎముకలకు సంబంధించిన సదరం క్యాంప్ మార్చ్ 16న, మానసిక వైకల్యానికి సంబంధించి సదరన్ క్యాంపు 23వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కెరమెరి

మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మకి ద్రుపతబాయి అన్నారు. శుక్రవారం మండలంలోని సావర్ ఖేడ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి వారు మాట్లాడారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలకు రోడ్డు సౌకర్యంతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కావుడే తులసిరాం, సాంగ్వి సర్పంచ్ జగన్నాథ్ రావ్ పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి



నవతెలంగాణ-తాండూర్

వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని బెల్లంపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు సురేఖ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి రైతు వేదికలో వరిలో కాండం తొలుసు పురుగు, ఆకు చుట్టుపురుగుల ఉధృతి నివారణ మార్గాలను రైతులకు తెలిపారు. వరిలో కాండం తొలుచు పురుగు ఆకు చుట్టుపురుగుల ఉధృతి వల్ల దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. నివారణకు గాను తక్కువ విషపూరితము గల క్లోరిఫరి పాస్ మందును తగు మోతాదులో పిచికారి చేయాలన్నారు. వరిలో కలుపు నివారణ, నీటి యాజమాన్యం చేపట్టి అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగ దీప్తి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ దివ్యాంగుడి మృతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్‌

ఇటీవల కలెక్టరేట్‌ ఆవరణలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన దివ్యాంగుడు శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉట్నూర్‌ మండలంలోని నాయక్‌ తండాకు గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్‌ నాయక్‌ తండాకు చెందిన చవాన్‌ శ్రీనివాస్‌ దివ్యాంగుడు టీటీసీ ఉత్తీర్ణత పొంది ఐటీడీఏలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తు ఉండేవాడు. ఈ క్రమంలో తన తల్లి అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా విధులకు హజరు కాలేదు. దీంతో ఉద్యోగం కోల్పోయి. పెట్రోల్‌ బంక్‌లో పనిచేస్తున్నాడు. తన ఉద్యోగం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమయంలో ఓ అధికారి పరిచయం అయ్యాడు. ఉద్యోగం ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి యువకుడి నుంచి విడతలవారిగా డబ్బులు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించక పోగా, డబ్బులు రేపుమాపు ఇస్తానంటూ, తిప్పించుకున్నాడు. మోసం చేశాడని గ్రహించిన శ్రీనివాస్‌ ఇటీవల కలెక్టరేట్‌ ఆవరణలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు అయనను వెంటనే రిమ్స్‌కు తరలించారు. బాధితుడు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్‌

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని తెగాపూర్‌ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్‌ హేమంత్‌ బోర్కాడే సందర్శించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండో విడత కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్‌, మందులు ఉచితంగా అందించాలన్నారు. వంద శాతం కంటి పరీక్షలు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజన వసతి, వంట గది, మరుగుదొడ్లు, నీటి సౌకర్యంపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్‌ రెహిమొద్దీన్‌, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

మైనార్టీ రుణాలపై ప్రభుత్వం శీతకన్ను

- జిల్లా వ్యాప్తంగా 3194 దరఖాస్తులు, 56 యూనిట్లు మంజూరు
- 2011 జనాభా ప్రాతిపదికన రుణాలు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మేలు జరుగుతుందని ఆశించిన మైనార్టీలకు నిరాశే మిగులుతోంది. బీఆర్‌ఎస్‌ అధికారంలోకి వచ్చి 9ఏండ్లు పూర్తి కావస్తున్నా, మైనార్టీలకు స్వయం ఉపాధి కింద సబ్సిడీ రుణాలు అందించడంలో శీతకన్ను ప్రదర్శిస్తోంది. మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా నేటి వరకు ఒక్క యూనిట్‌ కూడా మంజూరు కాలేదు. మైనార్టీ కార్పొరేషన్‌కు ఎన్నోసార్లు విన్నవించినా, ప్రభుత్వానికి నివేదికలు అందజేసినా ప్రభుత్వం మైనార్టీలపై చిన్నచూపు వీడడం లేదు. జిల్లా వ్యాప్తంగా 3194 దరఖాస్తులు చేసుకుంటే 56 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి.

నవతెలంగాణ - జైనూర్‌

జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా మైనార్టీ యువతకు కేవలం 56 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రభుత్వం యూనిట్లు మంజూరు చేసింది. జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో నాలుగు మండలాలు సిర్పూర్‌(యు), లింగాపూర్‌, దహెగాం, పెంచికల్‌పేట్‌కు కేవలం ఒక యూనిట్‌ చొప్పున మాత్రమే మంజూరు చేశారు. రెబ్బెన, సిర్పూర్‌(టి), కాగజ్‌నగర్‌, చింతలమానేపెల్లి నాలుగు మండలాల్లో కేవలం మండలానికి రెండు యూనిట్లు మంజూరు చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రం ఆసిఫాబాద్‌, కెరమెరి, వాంకిడి, బెజ్జూర్‌ మండలాలకు మూడు యూనిట్లు మంజూరయ్యాయి. కేవలం జైనూర్‌ మండలానికి అప్పటి జనగణన ప్రకారం 5322 మంది జనాభా ఉండగా 6 యూనిట్లు మంజూరయ్యాయి. అందులో కూడా రూ.1 చొప్పున నలుగురు, రూ.2 లక్షలకు రెండు యూనిట్లు మంజూరైనట్లు అధికారికంగా ప్రకటించారు. అందులో రూ.లక్ష రుణం తీసుకున్న వారికి రూ.80 వేలు సబ్సిడీ, రూ.2లక్షలు తీసుకున్న వారికి రూ.1.60 లక్షలు సబ్సిడీ ఇవ్వనున్నారు.



దరఖాస్తులు 3194..యూనిట్లు 56



మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా రుణాలు అందజేస్తున్నారు. జిల్లాలోని 15 మండలాల్లో 2011 జనాభా లెక్కల ఆధారంగా మైనార్టీలు 5663 ఉండగా కేవలం 56 యూనిట్లు మంజూరు చేశారు. 15 మండలాల వ్యాప్తంగా 3194 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో కేవలం సిర్పూర్‌(టి) నియోజకవర్గంలో కాగజ్‌నగర్‌ రూరల్‌, అర్బన్‌ మున్సిపాలిటీ పరిధిలో 25 యూనిట్లు మంజూరయ్యాయి. మిగతా జిల్లా వ్యాప్తంగా 31 మందికి యూనిట్లు మంజూరు కావడంతో మైనార్టీ యువత ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇవే మొదటి యూనిట్లు కావడం, అదీ రెండు అంకెల్లో ఉండడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. జైనూర్‌ మండల వ్యాప్తంగా 423 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 6యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. అందులో మండలానికి సంబంధించిన బ్యాంకు అధికారి లేదా మండల అభివృద్ధి అధికారి మండలానికి మంజూరైన యూనిట్లకు దరఖాస్తుదారులను ఎంపిక చేయాలి. వందలాదిగా వచ్చిన దరఖాస్తుల్లో లబ్దిదారుల ఎంపిక అధికారులకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా మండలానికి మరికొన్ని యూనిట్లు పెంచి ఆర్థికంగా సహయపడాలని ప్రభుత్వాన్ని మైనార్టీలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారమే..: షేక్‌ మహమూద్‌, డీఎండబ్ల్యూఓ



ప్రభుత్వ నివేదిక ప్రకారం 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ఆధారంగా మండలాలకు యూనిట్లు కేటాయించాం. మండలంలో వచ్చిన దరఖాస్తులకు మండల స్థాయి అధికారులే లబ్దిదారులను ఎన్నుకొని నివేదికను జిల్లా మైనార్టీ కార్యాలయానికి పంపించాలి.

తునికాకు కూలీలకు వెంటనే బోనస్‌ చెల్లించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

రాష్ట్రవ్యాప్తంగా తునికాకు కూలీలకు ప్రభుత్వం బోనస్‌ చెల్లించాల్సి ఉందని, దీన్ని వెంటనే కూలీలకు చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్‌ డిమాండ్‌ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తునికాకు కూలీలకు 2016 నుండి బోనస్‌ పెండింగ్‌లో ఉందని, ఈ బోనస్‌ చెల్లింపు విషయంలో 2022, డిసెంబర్‌లో సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర అటవీ శాఖ చీఫ్‌ కన్జర్వేటర్‌ ఆర్‌ఎం డోబ్రియల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. 2023, జనవరి నాటికి బోనస్‌ చెల్లిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు చెల్లించలేదని అన్నారు. కుంరంభీం ఆసిఫాబాద్‌ జిల్లాలో కూలీల వివరాలు సేకరించినా వారికి ఇప్పటి వరకు బోనస్‌ అందలేదని అన్నారు. ప్రభుత్వం బోనస్‌ కోసం కేటాయించిన నిధులను ఇతర పనులకు మళ్లించకూడకుండా చూడాలని డిమాండ్‌ చేశారు. బోనస్‌ చెల్లించని పక్షంలో కూలీలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్‌, సహాయ కార్యదర్శి నేర్పెల్లి అశోక్‌ పాల్గొన్నారు.

విద్యుత్‌ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

తమకు వేతన సవరణ చేపట్టాలని డిమాండ్‌ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పవర్‌ ఎంప్లాయిస్‌ జాయింట్‌ యాక్షన్‌ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాగజ్‌నగర్‌ సబ్‌ డివిజన్‌ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కన్వీనర్‌ ఎమ్మాజి సతీష్‌ మాట్లాడుతూ 2022, మార్చి 31తో వేతన సవరణ గడువు ముగిసినా యాజమాన్యం వేతన సవరణ చేపట్టడం లేదని అన్నారు. వేతన సవరణ చేపట్టడంలో యాజమాన్యం కాలయాపనకు నిరసనగా 28వ తేదీ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. అయినా యాజమాన్యం స్పందించని పక్షంలో మార్చి 23 వరకు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని, అప్పటికీ యాజమాన్యం స్పందించకుంటే మార్చి 24న విద్యుత్‌సౌధ ముందు మహాధర్నా చేపడతామని స్పష్టం చేశారు. ఆ మహాధర్నాలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు వెంకటేష్‌, చంద్రశేఖర్‌, కె శ్రీనివాస్‌, శ్రీరాములు, ప్రతాప్‌, తిరుపతి, శ్రీనివాస్‌, శేఖర్‌ పాల్గొన్నారు.

ఆర్గానిక్‌ పద్ధతుల్లో పంటల సాగు లాభసాటి



నవతెలంగాణ-జైపూర్‌

పంటల సాగులో ఆర్గానిక్‌ పద్ధతులు అవలంబించాలని, రసాయన ఎరువులు, పిచికారి మందులు పూర్తిగా తగ్గించాలని సంధ్య ఎడ్యుకేషనల్‌ అండ్‌ వెల్ఫేర్‌ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్‌ సతీష్‌ సూచించారు. శుక్రవారం రామారావుపేట్‌ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ నామాల సత్యవతితో కలిసి రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులు, పిచికారి మందులు వినియోగిస్తూ పంటలు సాగు చేయడం ద్వారా భూసారం దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూముల సహజత్వం కోల్పోతుందని పేర్కొన్నారు. ఫలితంగా పంటల సాగులో దిగుబడి శాతం తగ్గడంతో పాటు పంటల నాణ్యత లోపిస్తుందని తెలిపారు. ఆర్గానిక్‌ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా భూసారం పెంచుకోవడంతో పాటు నాణ్యతతో కూడిన దిగుబడిని సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పెట్టుబడులు తగ్గి పంటల సాగు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు వినియోగించి పండించిన ఆహార ధాన్యంతో అనారోగ్యాన్ని కొనుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఆర్గానిక్‌ పద్ధతుల్లో పండించిన పంటలు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయని సూచించారు. అదేవిధంగా పండించిన పంటలను దళారులకు అమ్ముకోకుండా గిట్టుబాటు ధరకు అమ్ముకోవడంలో జాత్రలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న అవగాహన సదస్సుల ద్వారా పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ నామాల సత్యవతి తిరుపతిని శాలువాతో సన్మానించారు.

26న తమ్మినేని కాగజ్‌నగర్‌కు రాక

నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

ఈ నెల 26న కాగజ్‌నగర్‌కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రానున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26న కాగజ్‌నగర్‌లోని బంధం ఫంక్షన్‌ హాలులో నిర్వహించే మంచిర్యాల, కుమురంభీం-ఆసిఫాబాద్‌ జిల్లాల ప్లీనం సమావేశానికి తమ్మినేని హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్‌, పైళ్ల ఆశయ్య కూడా హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, పార్టీ వ్యవహరించే విధానం, భవిష్యత్తు కర్తవ్యాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్‌, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్‌, పార్టీ పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్‌కుమార్‌ పాల్గొన్నారు.

డిస్మిస్‌ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో కైరిగూడ ఓసీపీలో అక్రమంగా డిస్మిస్‌ చేసిన కార్మికులను బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని, ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణను వెంటనే మానుకోవాలని సింగరేణి కార్మికుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో కైరిగూడ ఓసీపీ మేనేజర్‌ ప్రవీన్‌ పాటింగ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అక్రమంగా డిస్మిస్‌ చేసిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. డ్యూటీ చేయని కార్మికులకు వేతనాలు చెల్లించలేనప్పుడు అక్రమంగా డిస్మిస్‌ చేయకూడదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం మాత్రం నిరంకుశంగా అక్రమంగా డిస్మిస్‌లకు పాల్పడడం దారుణమన్నారు. సింగరేణిలో సర్ఫేస్‌ జనరల్‌ మజ్దూర్‌ ఖాళీలు ఉన్నప్పుడు అనారోగ్యం బారినపడిన కార్మికులకు సర్ఫేస్‌ మజ్దూర్‌గా అవకాశం కల్పించాలి కానీ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు లంచాలు ఇచ్చిన వారికే సర్ఫేస్‌ జనరల్‌ మజ్దూర్‌గా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. నిరంతరం కార్మికుల హక్కుల సాధన, సింగరేణి పరిరక్షణ, ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న సింగరేణి కార్మిక సంఘాల హెచ్‌ఎంఎస్‌ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెల్లంపల్లి హెచ్‌ఎంఎస్‌ ఉపాధ్యక్షుడు పత్యం రాజాబాబు, సెంట్రల్‌ నాయకులు పార్వతి రాజిరెడ్డి, తెలంగాణ గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(టీజీఎల్‌డీకేఎస్‌-ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, సింగరేణి కాలరీస్‌ లేబర్‌ యూనియన్‌(టీఎస్‌టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మణిరాంసింగ్‌, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు(టీఎస్‌యూఎస్‌) దేవి, సత్యం, జైపాల్‌ సింగ్‌, సింగరేణి గని కార్మిక సంఘం కన్వీనర్‌ అంబాల మహేందర్‌, హెచ్‌ఎంఎస్‌ బెల్లంపల్లి ఏరియా నాయకులు శ్రావణ్‌, కైరిగూడ ఫిట్‌ సెక్రటరీ రమేష్‌, రవీందర్‌ పాల్గొన్నారు.

ఘనంగా భరంపూర్‌ వెంకటేశ్వర స్వామి జాతర

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్‌ గ్రామ గుట్టపై వెలసిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ మండలాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో గ్రామ పెద్దలు ముడుపు భూమారెడ్డి, బ్రహ్మోత్సవాల్లో బీజేపీ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మెన్‌ ముడుపు దామోదర్‌ రెడ్డి, గ్రామసర్పంచ్‌ భాగిర్థబాయి, ఆలయ కమిటీ చైర్మెన్‌ కేదరీశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు ఆశన్న, మల్లేష్‌, రమేష్‌ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బీజేపీ అధికారంలోకొస్తే పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం



నవతెలంగాణ - బెజ్జూర్‌

బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్‌ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని రెబ్బెన, సలుగుపెల్లి శక్తి కేంద్రాల్లో ప్రజాగోస - బీజేపీ భరోసా కార్నర్‌ మీటింగ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి మోసం చేస్తోందన్నారు. ఒకవైపు ఫారెస్టు అధికారులను ఉసిగొలిపి మరోవైపు రైతులకు పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ఆశ చూపుతున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శాశ్వత పరిష్కారం కనుగొని గిరిజనులకు, గిరిజనేతరులకు సైతం హక్కు పత్రాలు ఇస్తామన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రభారీ రాజమౌళి, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, బీజేపీ మండలాధ్యక్షుడు జాడి దిగంబర్‌, మండల ఇన్‌చార్జీ సమీర్‌ గుప్తా, సింగిల్‌విండో డైరెక్టర్‌ తేలె బాపు, సర్పంచ్‌ కొరెం వనిత సతీష్‌, చాకటి విజయ్‌, ఎంపీటీసీ దహగామ శంకరమ్మ పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ, మాజీ సర్పంచ్‌లు పులబోయిన వెంకటేశ్‌, వసీఉల్లాఖాన్‌, ఉప సర్పంచ్‌ కోర్తె తిరుపతి, గెడం నగేష్‌, చిలుక మల్లేష్‌, గట్టు తిరుపతిగౌడ్‌, కొప్పుల దిలీప్‌, కుకిడె వెంకన్న, మెస్రం రాజారాం, ఎలాది నారాయణ, కోల కిష్టయ్య, బెనికి శ్యాంసుందర్‌, మురళీగౌడ్‌, కనుకుంట్ల వెంకటేశ్‌, బూడిద భీంరావు, సామెర మహేందర్‌, భిక్షపతి, పూలబోయిన కార్తీక్‌, తిరుపతి, మారుతి, నందారాం, ఆత్రం రామయ్య పాల్గొన్నారు.

సూర్య గార్డెన్‌లో భారీ అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-సారంగాపూర్‌

మండలంలోని చించోలి(బి) గ్రామ ఎక్స్‌రోడ్‌ సమీపంలో గల సూర్య గార్డెన్‌లో షార్ట్‌ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం ఫంక్షన్‌ హాల్‌లో పెండ్లి ఏర్పాట్లు చేస్తున్నారు. షార్ట్‌ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్టోర్‌ రూమ్‌లో ఖాళీ సిలిండర్‌ పేలడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఫంక్షన్‌ హాల్‌లో ఉన్న సామాగ్రి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాకి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.30లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



రెబ్బెన : తెలంగాణలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్‌ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని గోలేటిలో ప్రజాగోస - బీజేపీ భరోసా కార్నర్‌ మీటింగ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర పథకాలతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందన్నారు. పోడు భూముల విషయంలో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని, 1995 వరకు పోడు భూములు సాగుచేస్తున్న వారందరికి హక్కు ఉందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థను ప్రయివేటీకరణ చేయబోమని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారని, అయినా కొన్ని పార్టీల నాయకులు లేనిపోని రాద్ధాంతాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అంతేకాకుండా రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి 5ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్‌ సొల్లు లక్ష్మి, కార్యదర్శి సుదర్శన్‌గౌడ్‌, మహిళా జిల్లా కార్యదర్శి కుసుమ విజయ, మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్‌ పాల్గొన్నారు.

పేద కుటుంబాల్లో కళ్యాణ కాంతులు

జైనూర్‌ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ పథకం కింద అందిస్తున్న ఆర్థిక సాయంతో పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో కళ్యాణ కాంతులు నింపాయని లింగాపూర్‌ మండల పరిషత్‌ అధ్యక్షురాలు అడె సవిత ప్రేమ్‌, తహసీల్దార్‌ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం తహసీల్దార్‌ కార్యాలయంలో జెడ్పీటీసీ అడె రక్కాబాయి లక్కానాయక్‌, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్‌, వైస్‌ ఎంపీపీ ఆత్మారాం నాయక్‌తో కలిసి మంజూరైన 11 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ పథకాలు గొప్పవన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మారుమూల మండలాల్లో పేద ప్రజలకు రూ.లక్షా116 ఇవ్వడం పేదింటికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్‌ సభ్యుడు షేక్‌ సలీం, మాజీ ఎంపీటీసీ జాదవ్‌ గణపతి, మండల సోషల్‌ మీడియా కన్వీనర్‌ జాటోత్‌ రాహుల్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు జాదవ్‌ విజేష్‌, తహసీల్దార్‌ కార్యాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

బోథ్‌ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్‌ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో గత వారం రోజులు నుంచి నిర్వహిస్తున్న తుల శ్రీనివాస్‌ వెల్ఫేర్‌ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్‌ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ తుల శ్రీనివాస్‌ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బోథ్‌ టీం, రెండో బహుమతి గుడిహత్నూర్‌, మూడో బహుమతి నేరడిగొండలకు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మెన్‌ కదం ప్రశాంత్‌, నాయకులు శ్రీధర్‌రెడ్డి, దేవిదాస్‌, విజయ్‌, జుగాదిరావు, మహిపాల్‌, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామస్తులపై నక్కదాడి : ఇద్దరికి గాయాలు

లోకేశ్వరం : గ్రామస్తులపై నక్కదాడి చేయడంతో ఇద్దరికి గాయాలైన సంఘన మండలంలోని బిలోలి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జనావాసాల్లోకి ప్రవేశించిన నక్క గ్రామంలోని శ్రీనివాస్‌, భూమారెడ్డితో పాటు ఒక గేదెను కరిచి గాయపరిచింది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సంబంధిత అధికారులు నక్కలదాడి నుండి గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు.

ట్రాక్టర్‌ నుండి ఎగసిపడ్డ మంటలు

సారంగాపూర్‌ : మండలం జామ్‌ గ్రామంలోని మల్లికార్జున ఫిల్లింగ్‌ స్టేషన్‌లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ నుండి మంటలు ఎగిసిపడ్డాయి. బాధితుని కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దినేష్‌ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌లో శుక్రవారం డీజిల్‌ పోయించుకునేందుకు పెట్రోల్‌ బంక్‌కు వెళ్లాడు. డీజిల్‌ పోసుకొని తిరిగే వెళ్లే సమయంలో ట్రాక్టర్‌ నుండి ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. వెంటనే పెట్రోల్‌ బంక్‌ సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పి వేశారు. ఈ సంఘటనలో ఎలాంటి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మూగ జీవాలను నిర్లక్ష్యం చేయెుద్దు

లోకేశ్వరం : మూగ జీవాలను నిర్లక్ష్యం చేయొద్దని, అధికారులు మందులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గొల్ల, కుర్మలు పేర్కొన్నారు. మండలంలోని మన్మద్‌ గ్రామంలో శుక్రవారం గొర్రెలకు, మేకలకు నట్టలనివారణ మందులు వేసేందుకు వచ్చేందుకు వచ్చిన పశువైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా తమ గ్రామానికి పశువైద్య సిబ్బంది ఎవరు రావడంలేదని అన్నారు. ఇప్పటివరకు కనీసం లంపిస్కిన్‌ వ్యాధి నివారణ టీకాలను కూడా వేయలేదని అన్నారు. పలు రకాల వ్యాధులు అనారోగ్యాల కారణంగా దాదాపు 200 నుంచి 300 గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలపై మండల పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇకనైనా తమ తీరును మార్చుకోవాలని లేనియెడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సి వస్తుందని అన్నారు.